తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ|| జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
3 అక్టోబర్ 2026
పేజీలు - 12



# మారనున్న భూపాలపల్లి రూపురేఖలు



- ఎమ్మెల్యే చొరవతో రూ.20కోట్లు మంజూరు..
- ఊపందుకున్న కూల్చివేత పనులు..
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు..



భూపాలపల్లి పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టి సారించడంతో అభివృద్ధి పనులకు భారీగా నిధులు సమకూరాయి. పట్టణ రూపురేఖలను సమూలంగా మార్చే లక్ష్యంతో రూ.20 కోట్ల నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి పనులు కార్యరూపం దాల్చుతున్నాయి. ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించడంతో అధికారులు పనులను వేగవంతం చేశారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో చర్యలు చేపడుతుండగా, కూల్చివేత పనులు సైతం ఊపందుకున్నాయి.

భూపాలపల్లి పట్టణంలో చాలాకాలంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ, ట్రాఫిక్, పార్కింగ్ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ అభివృద్ధి పనులు సాగనున్నాయి. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా చొరవ చూపి నిధులు తీసుకురావడంతో పట్టణ అభివృద్ధికి మార్గం సుగమమైంది.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

8

# గాంధీజీ అహింసా సిద్ధాంతం ఆదర్శనీయం

- జూనియర్ సివిల్ జడ్జ్ చంద్ర ప్రసన్న




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ రెండు (జనం సాక్షి) :** గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తి బి.వి.వి.చంద్ర ప్రసన్న, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.విజయ బాబు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గొర్రెకుంట, వరంగల్ లోని అనంద ఆశ్రమ నిర్వాహకులు డా.ఈటెల రాజేందర్ అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి.బోయిడివల్లి వెంకట చంద్రప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆశ్రమ ప్రాంగణంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయమూర్తి చంద్రప్రసన్న మాట్లాడుతూ... గాంధీజీ అహింసా సిద్ధాంతం, సత్య మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆశ్రమవాసులతో కాసేపు ముచ్చటించిన ఆమె, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వెనుకబడిన, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎటువంటి న్యాయ సహాయానికైననూ న్యాయ సేవాధికర సంస్థలను ఆశ్రయించి న్యాయ సలహాలు, సూచనలు పొందాల్సిందిగా వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ కె. విజయ బాబు పాల్గొని ప్రసంగించారు. నేటి తరం గాంధీజీ ఆలోచన విధానాలను అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాల స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు డా.ఈటెల సమ్మయ్య, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మల్లారెడ్డి, సిబ్బంది మరియు ఆశ్రమవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనకాపూర్ జైలును సందర్శించిన జిల్లా కలెక్టర్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02(జనంసాక్షి ):** గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి (సెక్రెటరీ) అనూష అదనపు ఎస్పీ చిత్తరంజన్ జైలర్ ప్రవీణ్ తో కలిసి జిల్లా కేంద్రంలోని జన్కపూర్ జైలును సందర్శించిన కలెక్టర్ కె హరిత. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సద్ప్రవర్తన జరిగిపోయిన తప్పుల గురించి ఆలోచించకుండా, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని ఖైదీలతో అన్నారు. జైలులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని, సద్ప్రవర్తనతో మెలగడం వల్ల సమాజంలో కుటుంబంలో మళ్లీ గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించవచ్చని అన్నారు జైలులో అందిస్తున్న వివిధ రకాల ఉపాధి శిక్షణ కార్యక్రమాలను ఖైదీలు ఉపయోగించుకోవాలని, బయటకు వెళ్లిన తర్వాత అవి ఉపయోగపడతాయని తెలిపారు. పూర్వకాలంలా కాకుండా ప్రస్తుత జైళ్లలో ఖైదీలకు అవసరమైన ప్రాథమిక వసతులు, గాలి,నీరు వెలుతురు, పౌష్టిక ఆహారం ఆరోగ్య సంరక్షణ మరియు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తున్నామని అన్నారు. విద్యార్హతలు పెంపొందించుకునే చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ఖైదీల కోసం ఓపెన్ స్కూలింగ్, దూరవిద్య ఓపెన్ యూనివర్సిటీ కోర్సుల ద్వారా ఉన్నత చదువులు పూర్తి చేసే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఖైదీలు ఈ వాతావరణాన్ని సానుకూలంగా మార్చుకొని సన్మార్గంలో పయనించాలని అన్నారు కలెక్టర్ ఖైదీలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల సబ్ జైలులో గాంధీ జయంతి వేడుకలు



పరకాల, అక్టోబర్ 2 (జనంసాక్షి): పరకాల సబ్‌జైలులో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ సాయి శరత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వంశీకృష్ణ, ఆర్ఎంవో బాలకృష్ణ, ఏజీపీ శ్రీనివాస్, న్యాయవాది రాజమౌళి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి ఎన్. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, క్షమ, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జైలులో గడిపే కాలాన్ని కేవలం శిక్షగా కాకుండా, గత తప్పిదాలను గుర్తించి జీవితాన్ని మార్చుకునే అవకాశంగా భావించాలని తెలిపారు. జైలు నుంచి విడుదలైన అనంతరం బాధ్యతాయుతమైన, గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు ప్రతి ఖైదీ కృషి చేయాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. కోపావేశం, తొందరపాటు నిర్ణయాలతో జరిగే ఒక్క తప్పిదం వ్యక్తి జీవితంతో పాటు కుటుంబ సభ్యులు, పిల్లలు, బంధువులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ఇకపై చట్టాన్ని గౌరవిస్తూ క్రమశిక్షణతో జీవించాలని సూచించారు. జైలు అనేది కేవలం శిక్షించే ప్రదేశం మాత్రమే కాకుండా, వ్యక్తిలో మార్పు తీసుకొచ్చి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దే వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఖైదీలు విద్య, వృత్తి నైపుణ్యాలు, ఆరోగ్యం, సత్ప్రవర్తనపై దృష్టి సారించి, విడుదల అనంతరం సమాజంలో గౌరవప్రదమైన జీవితం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# 16 నెలలు గడుస్తున్నా అందని ఉపాధి హామీ డబ్బులు?

- 40 మంది కూలీల రూ. 2.16 లక్షలు ఏమైనట్లు...?
- పట్టించుకోని ఉపాధి హామీ అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కోనాపురం గ్రామ ఉపాధి కూలీలు



చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే 16 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఉపాధి కూలీ డబ్బులు రాకపోవడంతో ఉపాధి హామీ కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2025వ సంవత్సరం మే నెలలో మండల కుమారస్వామి చెలుక నుండి పసునూటి ఆనందం చెలుక వరకు ఉన్న ఎస్సారెస్పీ కాలువలో పేరుకపోయిన చెత్తాచెదారం, పూడిక మట్టిని 40 మంది కూలీలు మూడు వారాలపాటు తొలగించారు. అంతేకాక ఎస్సారెస్పీ కాలువను మొత్తం శుభ్రం చేశారు. అనంతరం అదే నెలలో పని పూర్తికాగానే టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్, ఈసీ కిషోర్ కుమార్‌లు చేసిన పని ప్రదేశానికి వచ్చి కొలతలను, హాజరు మస్టర్లను తీసుకొని వెళ్లారని తెలిపారు. కానీ ఉపాధి హామీ పథకంలో కూలీ పనులు చేపట్టి ఇప్పటి వరకు 16 నెలలు గడుస్తున్నా మూడు వారాలకు సంబంధించిన డబ్బులు ఇప్పటి వరకు అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కరికి రోజుకు రూ. 300 చొప్పున వారానికి రూ.1800 మూడు వారాలపాటు రూ. 5 వేల 200 చొప్పున మొత్తం 40 మంది కూలీలకు రూ. 2.16 లక్షల రూపాయలు రావాల్సి ఉందని కూలీలు ఈసంపల్లి మహేందర్, రవళిక, పసునూటి రవి, కవిత, తాండ్ర చిన్న స్వామి, ఎలీషా, రామ్ చంద్రు, సాంబ, కుమారస్వామి, రవి, స్వామి, కౌసల్య, యాకలక్ష్మి తదితరులు ఆవేదన చెందుతున్నారు. ఎన్నిమార్లు మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయానికి వెళ్లి అధికారులను అడిగినా రేపు మాపు కూలీ డబ్బులు వస్తాయని అంటూ తిప్పించుకుంటున్నారని డబ్బులు మాత్రం రావడం లేదని ఏపీఓ అరుణను అడిగినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఉన్నతాధికారులు గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన కూలీ డబ్బులను వెంటనే చెల్లించి తమ నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే కూలీలమంతా కలిసి ఉపాధి హామీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

# బాసరలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## గ్రామాభివృద్ధిపై గ్రామసభలో కీలక తీర్మానాలు





బాసర, అక్టోబర్ 02(జనం సాక్షి) జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి సందర్భంగా బాసర గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఈవో ప్రసాద్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామసభలో అభివృద్ధిపై చర్చ: నివాళుల అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో నెలకొన్న సమస్యలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో గాంధీ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పాపయ్యపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాపయ్యపేట గ్రామంలోని ప్రధాన కూడలి లో ఉన్న గాంధీ విగ్రహానికి అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, ధర్మ తండ సర్పంచ్ బోడ రవి, అమృతండ సర్పంచ్ బోడ వీరాసింగ్, మండల రవి, అన్నబోయిన అనిల్, మొర్రి వీరస్వామి, వార్డ్ సభ్యులు మేడి సంతోష్, కన్నం వెంకన్న, టేకుల స్వామి, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, అబ్బదాసి సుధాకర్, కన్నం కుమార్, తాళ్ల సమ్మయ్య, కంచ అశోక్, సునీల్, బుడిగె నాగయ్య, అమృతండా కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న, పీక్య రాజు, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఖాజా పాషా, ఇస్లావత్ బాలు, ఇస్లావత్ స్వామి, టీచర్ బాలు, బుడిగె వెంకటేశ్వర్లు, మహేందర్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పరి కనకయ్య, కన్నం మదార్, పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మంద బాబురావు

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొండా సురేఖ

### భౌతికకాయానికి నివాళులు.. కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం



గీసుగొండ మండలం, అక్టోబర్, 2, (జనం సాక్షి) వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్, పోతురాజుపల్లి, గ్రామ మాజీ సర్పంచ్ మంద బాబురావు, గారు అనారోగ్యంత మరణించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, గారు ఈరోజు వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని, అండగా ఉంటామనీ, ఈ సందర్భంగా మాజీ మంత్రి, కొండా సురేఖ గారు మనోధైర్యాన్ని కల్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొండా సురేఖ గారు వారి కుటుంబానికి తక్షణ సాయంగా రూ.100000/ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా వుంటుందని భరోసానిచ్చారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

## నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న




చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, ములుక సాంబయ్య కవి, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, మాజీ సర్పంచ్లు కుండె మల్లయ్య, బోడ సమ్ము నాయక్, గుగులోతు లాలు, గుగులోతు స్వామి నాయక్, నాయకులు కదారి సాయిలు, జున్నుతుల శ్రీధర్ రెడ్డి, భూక్య శ్రీనివాస్ నాయక్, గుగులోతు కృష్ణ, మూడు రమేష్, ఎద్ల మల్లయ్య, నర్మెట్ట సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, పిండి బిక్షపతి, గ్రామ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, కందికొండ విజయ్, బోడ సంపత్, రెడ్డి మాస్ కిషోర్, మంద చిన్ను, గద్దల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్




**చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి):** గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చంద్రబాబు పేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీ చైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, నాయకులు వట్టె తిరుపతిరెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, ఆవుల రాములు, మజ్జిగ రాంబాబు, భూక్య భాస్కర్, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, మంచాల సదయ్య, తాళ్లపెల్లి నరసయ్య, మెంతుల రమేష్, గుగులోతు ఈర్య నాయక్, ఏటుకూరి జయరాజు, కందిక సునీల్, మాచర్ల ఎల్ల గౌడ్, కందిక పృథ్వీరాజ్, సింగిరెడ్డి అనిల్, కుండె రవి, తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి):** మండలంలోని జల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ , ఉప సర్పంచ్ మెరుగు బాబు లు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాట సుధాకర్ మాట్లాడుతూ గాంధీజీ అహింస మార్గాన్ని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, బోడ మోతిలాల్, గంధం భాస్కర్, కొర్ర మోహన్, చీకటి నందు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి సురేష్, కారోబార్ దొంతరబోయిన రాజు, పింగిలి రజనీకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలపై తేనెటీగల దాడి

### నలుగురు కూలీలకు అస్వస్థత

### చెరువు కొమ్ము తండాలో చోటుచేసుకున్న సంఘటన



**చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి):** వ్యవసాయ కూలీలపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన మండలంలోని చెరువుకొమ్ము తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు భూక్య శాంతమ్మ, రమ, గుగులోతు రజిత, లలితలు శుక్రవారం ఉదయం పత్తి ఏరడానికి వెళుతుండగా తేనెటీగలు వారిపై ఒకసారిగా దాడి చేశాయి. దీంతో వారు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలట్ పైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించినట్లు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 02( జనం సాక్షి)** జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అక్టోబర్ 2, 2026 జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి పూలమాల వేసిజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జాతీయ కమిటీ తీర్మానం మేరకు "పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్" దినంగా పాటించాలన్న పిలుపు లో భాగంగా శుక్రవారం జిల్లా కమిటీ విజవంతంగా నిర్వహించింది.జరిగిన కార్యక్రమాన్ని వివరిస్తూ జాతీయ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సదుపాయం, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ స్థాయి వైద్యశాలలో ఉచిత వైద్యాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ తూర్పులో నిర్మాణం పూర్తయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను తొలిగించే విదంగా జాతీయ, రాష్ట్ర నాయకుల అడుగులో అడుగు వేస్తూ జిల్లా కమిటీలు ముందుకు సాగుతున్నాయి అన్నారు. వరంగల్ జిల్లాలో అనేక సమస్యలతో సతమతమవుతున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగానే జాతిపిత మహాత్మా గాంధీకీ జర్నలిస్టుల సమస్యలపై లిఖితపూర్వకంగా రాసి వినతి పత్రం సమర్పించామన్నారు. సత్వరమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె( ఐజేయు) జిల్లా అధ్యక్షులు శ్రీరాం రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కొదాటి గోపాల కృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కందుల శ్రీధర్,ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్మ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్,చింతనూరి రాజు,బాధవత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పాషా,అక్రమ్,బాబర్, దేసు లక్ష్మణ్,కందుల శ్రీనివాస్,గాదె రవి,శీలం రమేష్, పెరుమాండ్ల మధు,ఎండి సయాద్,సామల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

### తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్ లెనిన్

### వరంగల్‌లో హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సీఎంకు ఉత్తరాలు, గాంధీ విగ్రహం ముందు నిరసన



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేయలేదని , ఇప్పటికైనా వెంటనే జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఆర్ లెనిన్ డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని గాంధీ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్నానీ మారుతి సాగర్ పిలుపుమేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోరు కొప్పుల నరేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని సీఎంకు ఉత్తరాలు, గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆర్. లెనిన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడిచినప్పటికిని ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్‌లో ఇళ్ల మంజూరి,జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడేషన్ల జారీ విషయాలలో పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. ఈరోజు ఐజేయు యూనియన్ కూడా నిరసన తెలుపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఐజేయునేత మీడియా అకాడమీ చైర్మన్ గా ప్రభుత్వం లో ఉన్నారని, పనులు చేయించాల్సింది పోయి, వాళ్లే నిరసన కార్యక్రమాలకు చేపట్టడం దురదృష్టకరమైన విషయం అన్నారు. వరంగల్ లో జర్నలిస్టుల కోసం డబుల్ బెడ్ రూమ్ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇప్పటివరకు ఈ ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేయకపోవడం నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా వెంటనే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు వరంగల్లో జర్నలిస్టులు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకునేందుకు దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్ తడక రాజనారాయణ, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీధర్ రెడ్డి, కక్కెర్ల అనిల్ కుమార్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకె శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నీలం శివ, బండి రవి, కమటం వేణు, బండి రాజు, ముజాహిద్ పాషా,అల్లం రాజేష్ వర్మ, సంపతి సుధాకర్, దానియల్ ,భూసారపు వెంకటేశ్వర్లు, పులిపేరు వేణు, భుజగుండ్ల సంతోష్ కుమార్, చిప్ప సుధాకర్,దాసరి శ్రీనివాస్, రామకృష్ణ చారి, సుధాకర్, పూర్ణచందర్, ఎండి అమీర్, పెండెం విజయ్, అనిల్, సంతోష్, ఒంటేరి యుగేందర్, రాజేష్, చందు, కృష్ణ, పవన్, అశోక్, వహీద్ గుల్షన్, అలీమ్ దానిష్, మాషుక్ ,మున్వర్, ఫెరోజ్ ఖాన్, నిజాముద్దీన్, రషీద్, జావిద్ ,ఇమ్రాన్ ,యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 72వ వన్యప్రాణి వారోత్సవాలు

**• వన్యప్రాణుల సంరక్షణ అందరి సామాజిక బాధ్యత :ఎఫ్‌డీఓ కడారి అనిత**



**ఖానాపూర్ అక్టోబర్ 02 (జనం సాక్షి)** కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో తెలంగాణ అటవీశాఖ ఆధ్వర్యంలో 72వ వన్య ప్రాణి సప్త వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో ఎఫ్‌డీఓ కడారి అనిత, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డివిజన్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, కడం, ఉడుంపూర్, తాండ్ర అటవీ క్షేత్రాల సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, పచ్చ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడ అటవీశాఖ అధికారులు, సిబ్బంది కలిసి భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ కడారి అనిత మాట్లాడారు. వన్యప్రాణుల సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని, అడవులు-వన్యప్రాణుల మనుగడలోనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ర్యాలీ మార్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. వన్యప్రాణులను కాపాడుకోవడంతో పాటు విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అక్కడి నుండి కొమరం భీమ్ చౌరస్తా మీదుగా తర్లపాడు గ్రామానికి చేరుకోగా, సర్పంచ్ పోలంపల్లి సచిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణులు, అటవీ సమీప ప్రజలు వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ ప్రజలను కోరారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ సచిన్, ఉపసర్పంచ్ నరసయ్యలు అటవీశాఖ అధికారులను శాలువాలతో సత్కరించారు. అలాగే కొనసాగిన బైక్ ర్యాలీ సత్తెనపల్లి మీదుగా తిరిగి ఎఫ్‌డీఓ కార్యాలయానికి చేరుకున్న అనంతరం ఎఫ్‌డీఓ అనిత విలేకరులతో మాట్లాడారు. ప్రజలు, అటవీశాఖ సమన్వయంతో పనిచేసినప్పుడే వన్యప్రాణులు, అడవుల సంరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలను అతిక్రమించి, వేట లేదా అటవీ నిర్మూలనకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు సప్త వారోత్సవాలలో భాగంగా వన్యప్రాణుల సంరక్షపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, కడం, ఉడుంపూర్, తాండ్ర అటవీ క్షేత్ర అధికారులు కె. కిరణ్ కుమార్, కల్పన దేవి, గీత రాణి, శ్రీనివాస రెడ్డి, వాణి, డిప్యూటీ క్షేత్ర అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్**

**చెన్నారావుపేట, అక్టోబర్ 2 ( జనం సాక్షి ):** మండలంలోని 30 గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. అలాగే గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీ చిత్రపటాలకు గ్రామాలలోని సర్పంచులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం జోజిపేట నారాయణ తండ, అమీనాబాద్ గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ పాల్గొని విబిజిరాంజీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించినట్లు తెలిపారు. అలాగే సామాజిక పటం, వనరుల పటంతో అవగాహన కల్పించారు. నషా ముక్త్ భారత్ టిబి ముక్త్ భారత్, హర్ ఘర్ జల్ ప్రోగ్రాం కార్యక్రమాలపై వివరించారు. విబిజిరాంజీ పథకం కింద చేపట్టాల్సిన పనులను అన్ని గ్రామాలలో గుర్తించినట్లు తెలిపారు. ఎల్లాయ గూడెం గ్రామంలో కూడా గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తండ జగదీష్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, గ్రామ సర్పంచ్ లు లావుడియా చందు, ధార రంజిత్, జినుకల కనకమల్లు, ఉప సర్పంచ్ లు ఆరోగ్యం, బండి హరీష్, పానుగంటి కొమురయ్య, ఈసీ కిషోర్, టిఏ మనోహర్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, సుమలత, వికాస్, ఏఈఓ తిరుపతి, పలు గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు





గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**ఎల్క్ తుర్తి అక్టోబర్ 2 జనం సాక్షి** ఎల్కతుర్తి మండల ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలతో పాటు దామెర. చింతలపల్లి. గోపాల్పూర్. వల్భాపూర్ తదితర గ్రామాల్లో స్వతంత్ర సమరయోధుడు భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను గ్రామాలలో ప్రభుత్వ లాంఛనాలతో రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు కొబ్బరికాయలు కొట్టి మాత్మ గాంధీ ఫోటోలకు పుష్పగుచ్చి అలంకరణ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేష్. గణపతి శైలేజ



శ్రీనివాస్ రావు తో పాటు గ్రామ సర్పంచ్‌లు మశీకనీ పద్మ రజిత. లక్ష్మీ మరియు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ జయంతినీ ఉత్సాహంగా నిర్వహించారు.

# మహాత్మునికి ఘన నివాళి



**నేరడిగొండ అక్టోబర్2(జనంసాక్షి):** మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం రోజున పిఆర్టియూ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం,శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిఆర్టియూ నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను,స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సమాజంలో శాంతి, ఐక్యత,సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,విడిసి చైర్మన్ ఏలేటి రవీందర్ నాయకులు పిఆర్టియూ తెలంగాణ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆడే నూర్ సింగ్,మండల అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ అంబారావు,సంఘ సభ్యులు రాథోడ్ ప్రకాష్, జ్యోతి రామ్,రూపావత్ విఠల్,ప్రకాష్ చంద్రశేఖర్ వినోద్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

**హాజరైన ఎమ్మెల్యే రామారావు పటేల్**



**ముధోల్, అక్టోబర్ 03(జనం సాక్షి)** ముధోల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై, వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ కమ్యూనిటీ భవనం అందుబాటులోకి రావడంతో బ్యాక్వర్డ్ కమ్యూనిటీ వర్గాలకు చెందిన ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని, వారి సమస్యలు పరిష్కరించుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగారం గ్రామసభకు భారీగా తరలివచ్చిన ప్రజలు



**నెన్నెల, అక్టోబర్ 2 (జనం సాక్షి)** గంగారం గ్రామంలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామసభను సర్పంచ్ జాడి రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభకు ప్రత్యేక అధికారిగా నెన్నెల మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో పాటు ప్రజా సమస్యలపై చర్చించారు. గ్రామసభకు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపసర్పంచ్ గుమాస అనసూయ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు, ఆశా కార్యకర్త, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, గ్రామ సమాఖ్య సీఏలు, గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెన్నెలలో ఘనంగా గ్రామసభ



**నెన్నెల, అక్టోబర్ 2 (జనం సాక్షి )** నెన్నెల, మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని నెన్నెల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకం, ప్రజా సమస్యలు, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పిల్లల భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి వివరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అలాగే గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు, సహాయ ఇంజనీర్ మహేందర్, నెన్నెల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, ఏఈఓ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ సంతోష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలకు సైడ్ మిర్రర్లు తప్పనిసరి

### మందమర్రి ఎస్.ఐ.నరేష్



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 02 (జనంసాక్షి):** ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మందమర్రి ఎస్సై నరేష్ సూచించారు. ఆటోలకు రెండు వైపులా సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేసుకుని, వెనుక నుంచి వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఉంచాలని తెలిపారు. మిర్రర్లను లోపలికి మడిచి ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. టర్నింగ్, ఓవర్‌టేకింగ్ సమయంలో సైడ్ మిర్రర్లను సక్రమంగా వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే, సైడ్ మిర్రర్లు లేకుండా లేదా సరిగ్గా ఉపయోగించని ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతకు డ్రైవర్లు సహకరించాలని కోరారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 02 (జనంసాక్షి):** నస్పూర్‌లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుడిపల్లి గ్రామానికి చెందిన రాంటెంకి దివ్యవాణి కుటుంబానికి డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జాడి స్వామి ఆర్థిక సాయం అందించారు. తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు అండగా నిలుస్తూ రూ.10 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. తాను కూడా గతంలో పేదరికాన్ని అనుభవించానని, ఆ బాధ తెలుసు కాబట్టే ఆపదలో ఉన్న వారికి తనవంతు సాయం చేస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ చిన్నారులకు అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ జాడి చందు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

### విబిజీ గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్



**తాండూర్, అక్టోబర్ 02(జనం సాక్షి)** బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకువచ్చిన విబిజీ గ్రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, పాత చట్టాన్ని యధావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని ఐబీ సెంటర్ హమాలీ కార్మికుల కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఫైళ్ళ ఆశయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారామ్ మాట్లాడుతూ.. వామపక్షాల పోరాటాల ఫలితంగా గత యూపీఏ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిని గ్యారెంటీ చేస్తూ తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా రద్దు చేసిందని మండిపడ్డారు.

**కొత్త చట్టంతో పేదలకు అన్యాయం:**

కొత్త చట్టంలో 125 రోజులకు పని దినాలు పెంచినట్లు చెప్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో భారీగా కోత విధించిందని వారు విమర్శించారు. గతంలో కేంద్రం ఇచ్చే 90 శాతం నిధుల వాటాను 60 శాతానికి కుదించి, రాష్ట్ర ప్రభుత్వాలపై 40% ఆర్థిక భారాన్ని మోపడం చూస్తుంటే పేదలకు పని కల్పించే బాధ్యత నుండి కేంద్రం తప్పుకోవడమేనని అన్నారు.

**ఆన్లైన్ ఫోటోల విధానంతో బకాయిలు:**

పారదర్శకత పేరుతో రోజుకు రెండుసార్లు ఫోటోలు ఆన్లైన్లో అప్లోడ్ అయితేనే వేతనాలు ఇస్తామనడం ఆందోళన కలిగిస్తోందని, రిమోట్, ఆదివాసి, గిరిజన గ్రామాల్లో నెట్ సౌకర్యం లేక వేలాది మంది కూలీల ఫోటోలు అప్లోడ్ కాకపోవడంతో దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల కూలీల బకాయిలు పెండింగ్లో పడ్డాయని ఆరోపించారు.

**కేంద్ర ప్రభుత్వ కుట్రలు:**

కొత్త జాబ్ కార్డుల జారీపై నిషేధం విధించారని, గ్రామసభల ద్వారా పనుల ఎంపికను నిలిపివేశారని, జాబ్ కార్డులలో పేర్ల మార్పులు చేర్పులు లేకుండా సాఫ్ట్వేర్ లాక్ చేశారని, ఇవన్నీ భవిష్యత్తులో ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయడానికేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పని కల్పించే మేట్ల వ్యవస్థ, పనిముట్లు ఇవ్వడం, సమ్మర్ అలవెన్స్, లోకల్ ట్రావెలింగ్ అలవెన్స్, పే స్లిప్పుల జారీ వంటివన్నీ రద్దు చేయడం దుర్మార్గమన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

విబిజీ గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి, పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి.

పని దినాలను 200 రోజులకు పెంచాలి.

రోజువారీ కూలి 800లు ఇవ్వాలి.

కరువు మండలాలను ప్రకటించి ప్రత్యేక పని దినాలు కల్పించాలి.

పట్టణ ప్రాంత పేదలకు కూడా ఈ పనిని విస్తరింపజేయాలి.

రాబోయే రోజుల్లో జరిగే ధర్నాలలో గ్రామీణ పేదలు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చింతపురి లక్ష్మణ్, తాండూరు మల్లేష్, తొగరి శీను, రవీందర్, చంద్రగిరి తిరుపతి, ఇందూరు మల్లేష్, కామెరా బాబు, దుర్గం నాన్నయ్య (కెవిపిఎస్ తాండూరు మండల అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేళ మద్యం నిషేధం తీర్మానం

### బెల్ట్ షాపుపై గ్రామస్థుల దాడి, మద్యం పట్టివేత



**జైనుర్, అక్టోబర్2(జనం సాక్షి)** మండలం పట్నాపూర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా ఓవైపు గ్రామంలో సంపూర్ణ మద్యం నిషేధం విధించాలని గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేయగా, మరోవైపు గ్రామంలోనే గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపు బట్టబయలైంది. నిషేధ తీర్మానం చేసిన కొద్ది గంటల్లోనే అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపు యజమాని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందారే లక్ష్మీ బాలాజీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, మహిళలు, యువత పాల్గొని గ్రామంలో శాంతిభద్రతలు, కుటుంబాల సంక్షేమం దృష్ట్యా మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. సభ ముగిసిన కొద్దిసేపటికే గ్రామంలోని అందుగూడ వద్ద ఉన్న ఓ ఇంట్లో యథేచ్ఛగా బెల్ట్ షాపు నడుపుతూ మద్యం అమ్ముతున్నట్లు గ్రామస్థులకు సమాచారం అందింది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిందితుడు. భీషే అమృత్, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలతో పట్టుబడ్డాడు. గ్రామసభ తీర్మానాన్ని బేఖాతరు చేస్తూ మద్యం విక్రయిస్తున్న సదరు వ్యక్తిపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని, నిందితుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నడిపినా, అక్రమంగా మద్యం విక్రయించినా కఠిన చర్యలు తప్పవని సర్పంచ్, పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందారే, లక్ష్మీ బాలాజీ, ఉప సర్పంచ్ పెందూర్ లచ్చు, నగర్గోజే హనుమంతరావు,గ్రామ పటేల్ పూసం హనుమంతరావు, పెసా యాక్ట్ మొబిలైజర్,పూసం భీంరావ్, గ్రామ పోలీస్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు






ముధోల్ మండల కేంద్రంలో చైతన్య యోజన సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.

ముధోల్, అక్టోబర్ 02 (జనం సాక్షి)



మంచిర్యాల జిల్లా తాండూర్ ఐబి చౌరస్తాలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

తాండూర్, అక్టోబర్ 02(జనం సాక్షి)



మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డా.గొడిసెల సంధ్యారాణి-రాజారమేష్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం ఎదురుగా గల గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **రామకృష్ణాపూర్ 02(జనంసాక్షి):**



కెరమెరి మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తహసిల్దార్ కార్యాలయం మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కెరమెరి, అక్టోబర్ 2 (జనంసాక్షి)

## పరామర్శించిన బలరాం జాదవ్



**నెరడిగొండ అక్టోబర్2 (జనంసాక్షి) :** ముక్రా (బి) గ్రామానికి చెందిన నౌలే సంతోష్ తండ్రి అనారోగ్యంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్.శుక్రవారం రోజున రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఆయననుపరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో భారీ చేరికలు



**నెరడిగొండ అక్టోబర్2(జనంసాక్షి):** మండలంలోని మంగల్ మోటా గ్రామనికి చెందిన పలువురు రాథోడ్ బాపురావు సమక్షంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లోకి భారీగా చేరికలు జరిగాయి.ఈ సందర్భంగా రాథోడ్ బాపురావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వారితో రాథోడ్ బాపురావు మాట్లాడారు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మంగల్మోటా గ్రామంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం,స్థానిక నాయకుల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. మౌలిక వసతులు, రహదారులు,తాగునీరు, విద్య, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని,ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.కొత్తగా పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలు బాధ్యతగా పనిచేస్తూ గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.తమ ప్రాంతంలో గతంలో చేపట్టిన రహదారులు, మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులను వారు ప్రస్తావించారు.గ్రామస్థాయిలో పార్టీని బలోపేత కోసం,కొత్తగా చేరిన కార్యకర్తలకు పార్టీ విధానాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ టీఆర్ఎస్ స్థానిక నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మంగల్మోటా గ్రామ పటేల్లు గ్రామస్తులు, మహిళలు యువకులు కొత్తగా పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

### గాంధీ విగ్రహం ఎదుట టీయూడబ్ల్యూజే 'డిమాండ్స్ డే'

**నిర్మల్ బ్యూరో అక్టోబర్ 02,(జనంసాక్షి ):** పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్లో 'డిమాండ్స్ డే' నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొందూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో ఆర్అండ్బీ అతిథి గృహం నుంచి గాంధీ పార్కు వరకు ర్యాలీ చేపట్టి.. మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పాత్రికేయులు, మీడియా సంస్థల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. మీడియా ఉద్యోగులకు నూతన వేతన మండలి ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఉద్యోగుల తరహాలో ఆరోగ్య కార్డులు, క్యాష్లెస్ వైద్యసేవలు కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, వేణు, మనోజ్, రాజేశ్వర్, కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాల నాయకులు వై సాయన్న, నంది రామయ్య, కట్ల రాజన్న, రవీందర్, అప్ నాయకులు సయ్యద్ హైదర్ మద్దతు తెలిపారు. ఐజేయూ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ ప్రమోద్ రెడ్డి, గాండ్ల రాజశేఖర్, సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, ఖానాపూర్ ప్రెస్క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 (జనంసాక్షి)** భారతదేశంలో జర్నలిస్టులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే- ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టు డిమాండ్స్ డే లో భాగంగా శుక్రవారం టి యు డబ్ల్యూ జే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్, మీదుగా గాంధీ చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని అనేక మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గ్రామసభలో ప్రతిజ్ఞ

**తాండూర్, అక్టోబర్ 02(జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అచలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామసభలో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికడతామని, పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటామని ప్రజలంతా చేతులెత్తి ప్రమాణం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే గ్రామ స్వరాజ్యం సిద్ధించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పనుల నిమిత్తం "గ్రామం కోసం పని - గ్రామం నుండి పని" అనే నినాదంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, అచలాపూర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అభ్యర్థించారు. అలాగే వీబీగ్రామ్ పథకం కింద



మంజూరైన పలు అభివృద్ధి పనుల ఆవశ్యకతను, వాటి ప్రాముఖ్యతను సర్పంచ్ గారు ప్రజలకు వివరించారు. గ్రామస్తులందరూ ఈ పథకంలో ఉన్న వివిధ పనులను గుర్తించి, వాటి ద్వారా గరిష్టంగా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామైక్య సంఘం ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘం జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

62 రకాల కుల వివక్షలను వెలుగులోకి తెచ్చిన ఉద్యమం.

1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని నాగార్జున తెలిపారు. ఈ వివక్షలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు వంటి అంశాల్లో సంఘం పోరాటాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతోపాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. అయినప్పటికీ నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భూమి, గట్టు వంటి వివాదాల్లోనూ దళితులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని దినకర్ డిమాండ్ చేశారు. దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.



గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావుతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. **నిర్మల్ టౌన్, అక్టోబర్ 02,(జనంసాక్షి )**



కెరమెరి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి, బస్టాండ్ లోని గాంధీ, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కెరమెరి, అక్టోబర్ 2 (జనంసాక్షి)**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండల పరిధిలోని మాదారం గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కృష్ణ పల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద బోయిన శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు సింగల్ విండో వైస్ చైర్మన్ రత్నాకరావు, ఐఎన్టీయూసీ నాయకులు, ఉపాధ్యక్షులు పిరం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శాలిగమ బానయ్య హాజరయ్యారు. **తాండూర్, అక్టోబర్ 02(జనం సాక్షి)**

# గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల నిర్వహణ

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 2, జనంసాక్షి:** గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించి చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామసభలలో గ్రామాభివృద్ధి, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకానికి సంబంధించిన నూతన మార్గదర్శకాలు, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గతంలో ఉపాధి హామీ పథకంగా అమలైన కార్యక్రమం ప్రస్తుతం వీబీ-జీ రామ్‌జీ పథకం కింద అమలవుతోందని తెలిపారు. గ్రామసభలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పనుల నిర్వహణకు అవసరమైన తీర్మానం చేయాలని తెలిపారు.

**గోదావరి పుష్కర ఘాట్ అభివృద్ధి పనుల ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్**

వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. సుమారు 14.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గోదావరి పుష్కర ఘాట్, సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే అభివృద్ధి పనులు, సి సి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు.

# చెత్త రహితంగా పరిసరాలు.. పరిశుభ్రతే లక్ష్యం

**మంజులాపూర్ చెరువు వద్ద స్వచ్ఛత హి సేవ**




**నిర్మల్ టౌన్, అక్టోబర్ 02,(జనంసాక్షి)** గాంధీ జయంతిని పురస్కరించుకుని 'స్వచ్ఛత హి సేవ--2026' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంజులాపూర్ చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా విభజించి చెత్త సేకరణ వాహనానికి అందించాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మెప్మా టీఎంసీ సావిత్రి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో గ్రామాభివృద్ధికి బాటలు

**నెరడిగొండఅక్టోబర్2(జనంసాక్షి):**మండలంలోని బొందిడి గ్రామ పంచాయతీలో విబిజీ రామ్ జీ పథకంలో భాగంగా రానున్న రోజుల్లో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళిక మ్యాప్‌ను రూపొందించారు.మండలంలోని బొందిడి గ్రామ సర్పంచ్ రాథోడ్ మదుకర్ ఆధ్వర్యంలో గ్రామాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మౌలిక వసతుల కల్పన, ప్రాధాన్యతా క్రమంలో పనుల ఎంపిక తదితర అంశాలపై విలేజ్ మ్యాప్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ముందస్తు ప్రణాళిక ఎంతో కీలకమని తెలిపారు.గ్రామానికి అవసరమైన పనులు చేపట్టేందుకు వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ ద్వారా గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని పేర్కొన్నారు.



## జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

**మావల అక్టోబర్ 03 ( జనం సాక్షి) :** ఖైదీల సంస్కరణే ధ్యేయం మని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి.ఐ.జి. ఎం. సంపత్, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జైళ్లలోని ఖైదీల పునరావాసం, వారిలో సానుకూల పరివర్తన తీసుకురావడానికి అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు.

# మారనున్న భూపాలపల్లి రూపురేఖలు..

మంజూరైన రూ.20 కోట్లతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అంబేద్కర్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, అంబేద్కర్ జంక్షన్‌కు ఇరువైపులా పార్కింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయనున్నారు. సైడ్ డ్రైనేజీ నిర్మాణంతో వర్షపు నీరు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోనున్నారు.

**సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ బీటీ రోడ్లు..**

భూపాలపల్లి పట్టణంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా ప్రస్తుతం ఉన్న పలు సింగిల్ రోడ్లను డబుల్ బీటీ రోడ్లుగా మార్చనున్నారు. అంబేద్కర్ సెంటర్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు, అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీ వరకు రహదారుల అభివృద్ధి చేపట్టనున్నారు. దీంతో పట్టణంలో వాహనాల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, పరిసర ప్రాంతాలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. రహదారుల అభివృద్ధితో పట్టణానికి కొత్త రూపు రానుందని స్థానికులు పేర్కొంటున్నారు.

**అంబేద్కర్ జంక్షన్ విస్తరణకు శ్రీకారం..**

పట్టణంలోని పలు ప్రధాన జంక్షన్లు ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు మలుపులు తిరిగే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రధాన జంక్షన్లను విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నారు. బస్టాండ్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాలను విస్తరించడంతో పాటు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీ జంక్షన్ వరకు బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు.

**స్ట్రీట్ లైట్లు.. సెంట్రల్ లైటింగ్‌తో కొత్త శోభ..**

పట్టణ అభివృద్ధికి కేవలం రోడ్లకే పరిమితం కాకుండా సుందరీకరణకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధాన రహదారుల్లో స్ట్రీట్ లైటింగ్, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు వెంట సుందరీకరణ పనులు చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రధాన జంక్షన్ల వద్ద ఆకర్షణీయమైన లైటింగ్, వాటర్‌ఫాల్స్, పూల మొక్కలు, ఆహ్లాదకరమైన పెయింటింగ్స్ ఏర్పాటు చేసి పట్టణానికి ప్రత్యేక ఆకర్షణ తీసుకురానున్నారు. అభివృద్ధి, సుందరీకరణ రెండింటినీ సమన్వయం చేస్తూ పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేలా పనులు సాగనున్నాయి. జిల్లా కేంద్రంలోని పాత అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతనంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాల్లో పార్కింగ్, డ్రైనేజీ, రహదారి విస్తరణ వంటి పనులు చేపట్టనున్నారు.

**ఎమ్మెల్యే చొరవతో పట్టణ అభివృద్ధికి కొత్త ఊపు..**

భూపాలపల్లి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన చొరవతో రూ.20 కోట్ల నిధులు మంజూరు కావడం పట్టణ అభివృద్ధికి కీలక ముందడుగుగా నిలుస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, పార్కింగ్, జంక్షన్ల విస్తరణ వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పట్టణ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**భూపాలపల్లిని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం..**

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యమన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులను సద్వినియోగం చేసుకుంటూ పట్టణ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భూపాలపల్లి ప్రజలకు మరింత మెరుగైన రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, పార్కింగ్, రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.



## గాంధీజీ బోధించిన సత్యం, అహింస ప్రతి ఒక్కరికీ ఆదర్శం..

- **కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్, గృహనిర్మాణ శాఖ పీడీ శ్రీకాంత్, పశువైద్య శాఖ ఏడీ డాక్టర్ వెంకన్న, ఏఈఏస్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం

**మరిపెడ అక్టోబర్ 2 (జనం సాక్షి):** అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎల్లంపేట గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గండి రాధమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుండా శ్రీదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లియాఫీ ఫార్మేషన్ డే



**నర్సంపేట అక్టోబర్ 2 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్. లియాపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు బ్రాంచ్ అధ్యక్షులు రాకరాజులగం అధ్యక్షతన జండా ఆవిష్కరణ చేశారు కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సోమయ్య, ఆర్థిక కార్యదర్శి కునసోత్ బాలు , గౌరవ అధ్యక్షులు శ్రీ వల్లాల శ్రీహరి, గాద మోహన్ రెడ్డి. గ డివిజన్ అధ్యక్షులు శ్రీ పులు సుధాకర్ , జోన్ ఉపాధ్యక్షులు ఏ వెంకటనారాయణ. మరియు సీనియర్ ఏజెంట్ మిత్రులైన శ్రీ గుడిశాల బిక్షపతి హుస్సేన్ . సన్మానించడం చేసుకున్నమన్నారు అదేవిధంగా లైఫ్ టైం సభ్యత్వం పోషల శ్రీనివాసు . రాజలింగం. తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులందరూ ఏజెంట్ మిత్రులు అందరూ పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటుకై డిమాండ్**
- **జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు లకు జర్నలిస్టుల వినతి**



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 2 (జనం సాక్షి) :** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐజేయూ అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డిమాండ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలిపారు. బ్యానర్ పట్టుకుని సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి అందజేశారు. అలాగే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు వైద్య సదుపాయాలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా భద్రమైన మీడియా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం కేశవమూర్తి, ఊటుకూరు సాయిరామ్, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జిల్లా కోశాధికారి పొడిశెట్టి విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, ఎం. రాజేంద్ర ప్రసాద్,జిల్లా కార్యవర్గం విజయ్ భాస్కర్, గన్ను సంతోష్ కుమార్, ఉస్మాన్ పాషా, ఎం.ఏ.వాజీద్, దండు మోహన్, ఏ. కొమ్మాలు, బిక్షపతి యాదవ్, నయీమ్ పాషా, బొజ్జం చొక్కారావు, ముదిగిరి ఓదెలు, ప్రమోద్, అల్లే రామారావు, ప్రదీప్, బి. శ్రీహరి రాజు యూనియన్ పరకాల డివిజన్ అధ్యక్షులు కత్తిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోషకాహారం ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది

**గ్రామ సర్పంచ్ క్రాంతి కుమార్**



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 02 ( జనం సాక్షి ) :** పోషకాహారం ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది లాంటిదని గ్రామ సర్పంచ్ క్రాంతి కుమార్ అన్నారు. మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్వాడి టీచర్ లు సిహెచ్ సుకన్య, జే అనసూయ ఆధ్వర్యంలో పోషణ్ మాసం పండుగ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం సంద ర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్ లు సిహెచ్ సుకన్య, జే అనసూయ,ఉప సర్పంచ్ జి నరసింహులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి కె రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, వివో లు రజిత, రాధా, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ రామాయణ సౌరభం గ్రంథావిష్కరణ



**హనుమకొండ ,అక్టోబర్ 3 (జనంసాక్షి):** బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో “శ్రీ రామాయణ సౌరభం” గ్రంథావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ శ్రీరామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భద్రాద్రి ఆస్థాన పండితులు శ్రీ గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు, ఆస్థాన పురోహితులు శ్రీ రయ్యాల రాఘవాచార్యులు, గ్రంథకర్త శ్రీ సముద్రాల శఠగోపాచార్యులు, శ్రీమతి ఏ. సుమతి వరదారెడ్డి తదితరులు హాజరయ్యారు. శ్రీ రేపల్లె నరోత్తమ సూరి ఆధ్వర్యంలో, వారి పితృదేవులు శ్రీ రేపల్లె మనోహర స్వామి స్మారకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 450 మందిభక్తులుహాజరయ్యారు.

## కాళేశ్వరం ఎస్ఐ గా ఇష్టబోయిన సురేష్



**కాళేశ్వరం , అక్టోబర్ 2 , ( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఇష్టబోయిన సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం కాళేశ్వరం ఎస్ఐ గా విధులు నిర్వహించిన తమాషా రెడ్డికి ఆసిఫాబాద్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సురేష్ నియమితులయ్యారు. ఇష్టబోయిన సురేష్ గతంలో భూపాలపల్లి డీసీఆర్‌బీ లో విధులు నిర్వహిస్తూ కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకటాపూర్ లో ఐజల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**వెంకటాపూర్(రామప్ప )అక్టోబర్ 02(జనం సాక్షి ):** వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐజెల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సర్పంచ్ సుగుణ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ..స్వచ్ఛమైన తాగునీరు లేకపోతే ప్రజలు అనారోగ్యా లు భారిన పడే అవకాశం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామస్తుల సౌకర్యార్థం గ్రామంలో ఐజల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



వరంగల్ పట్టణం 29వ డివిజన్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కుడా చైర్‌పర్సన్ సుధారాణి



కే సముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద,



వరంగల్ నగరం రంగసాయిపేటలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారాయ్య, కాంగ్రెస్ నాయకులు



పరకాల అమరుల భవనం వద్ద పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



మహాముత్తారం మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్



బయ్యారంలో గాంధీవిగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



ఏటూరునాగారం పీవో కార్యాలయంలో..



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



టేకుమట్ల మండల కేంద్రంలో గాంధీకి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



పెద్దవంగర కాంగ్రెస్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



మంగపేటలో గాంధీచిత్రపటానికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు



నల్లబెల్లి మండలం మేడిపల్లిలో గాంధీజయంతి వేడుకలు



ములుగు కలెక్టరేట్‌లో నివాళి అర్పిస్తున్న అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఉద్యోగులు



భూపాలపల్లి ఎస్పీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్



మహదేవపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న చైర్మన్ వినయ్‌కుమార్



కాటారంలో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న అర్యవైశ్య సంఘం నాయకులు



చిట్యాల మండల కేంద్రంలో గాంధీజీకి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం



దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

## పిల్లల పెరుగుదల తొలిముద్దతోనే సాధ్యం



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** పిల్లల పెరుగుదల తొలిముద్దతోనే సాధ్యమని లక్నవరం సర్పంచ్ సీతారాం నాయక్ అన్నారు. శుక్రవారం దుంపెల్లి గూడెం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో టీచర్ రుక్మిణి ఆధ్వర్యంలో పౌష్టికాహార పథకంలో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు పాల్గొన్నారు

## తాడిచర్లలో ఏఎంఆర్ వార్షికోత్సవం

**మల్హార్అక్టోబర్ 02(జనంసాక్షి) :** ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ 34వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచర్ల ఓసిపి బ్లాక్ 1 లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో



తొలుత సాయిబాబా విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు కంపెనీ టీషర్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్. మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, జీఎం మెకానికల్ విశ్వ ప్రసాద్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు


నిర్మల్ ఎస్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జానకీ షర్మిల


తాండూర్‌లో నివాళి అర్పిస్తున్న సర్పంచ్ సురేష్


మంచిర్యాల కలెక్టరేట్‌లో నివాళి అర్పిస్తున్న అడిషినల్ కలెక్టర్ పి.చంద్రయ్య


రెబ్బెన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


పెంచికల్‌పేట మండలం ఎల్కపల్లిలో నివాళి అర్పిస్తున్న సర్పంచ్ రాంచందర్


దిలావర్‌పూర్ మండలం కంజర్ గ్రామంలో నివాళి అర్పిస్తున్న దృశ్యం



కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎస్పీ నికితాపంత్


కెరమెరి మండలం సాంగ్వీ గ్రామ పంచాయతీలో..


బెల్లంపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు


మంచిర్యాల జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టుల నిరసన తెలుపుతున్న దృశ్యం

## జిల్లా కలెక్టరేట్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ కె హరిత**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02(జనంసాక్షి ):** కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్ కాగజ్నగర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ గ్రంథాలయ చైర్మన్ అనిల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మంగ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనలో, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కలెక్టర్ తెలిపారు. భారత స్వాతంత్రం కొరకు శాంతి, అహింసా, సత్యం మార్గాలలో నడుస్తూ, గాంధీజీ తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, దేశ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, గాంధీజీ గొప్పతనాన్ని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కిరణ్ ,జడ్పిసిఓ లక్ష్మీనారాయణ వెనుకబడిన అభివృద్ధి శాఖ అధికారి నదిముద్దీన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ర్యాలీ



**పెంచికల్ పేట్ , అక్టోబర్ 2 (జనంసాక్షి) :** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల 2 నుండి 07.10.2026 వరకు) వారోత్సవాలు శుక్రవారం పెంచికల్‌పేట్ అటవీ రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎల్లూర్ గ్రామం నుండి ఎల్కపల్లి గ్రామం వరకు అటవీ శాఖ అధికారులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, స్థానికులకు అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు మరియు మూగజీవాల పాత్ర ఎంత కీలకమైనదో అధికారులు వివరించారు. వన్యప్రాణులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమంలో పెంచికల్‌పేట డిప్యూటీ రేంజ్ అధికారి అస్మా, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అహ్మద్ అలీ, గోవింద్, ఫారెస్ట్ బీట్ అధికారులు సతీష్, కళ్యాణ్, సంగదీప్, స్వర్ణలతలతో పాటు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, రాథోడ్ గోకుల్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేయడంలో ఎంతో తృప్తి



**రెబ్బెన,అక్టోబర్02(జనం సాక్షి):** పేదల ఆకలి తీర్చడంతో పాటు వారికి సేవ చేయడంలో ఎంతో మానసిక తృప్తి ఉంటుందని సింగరేణి డిప్యూటీ మేనేజర్ దీకొండ సాయి తేజ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఎస్వీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సంజీవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ పేదలకు స్వచ్ఛందంగా సేవ చేయడం ద్వారా మానసిక ఆనందం కలుగుతుందన్నారు. పేదలకు సహాయం చేయడంలో సంజీవని స్వచ్ఛంద సంస్థ గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు దీకొండ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం, పండ్ల పంపిణీతో పాటు పేదలకు దుప్పట్ల పంపిణీ, పేద విద్యార్థులకు పాఠశాల ఫీజుల్లో రాయితీ కల్పించేలా సహకరించినట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. సేవా కార్యక్రమాలకు సంజీవని స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయకుమారి, హిమబిందు, కమలతో పాటు వృద్ధులు పాల్గొన్నారు.

## సింగరేణి 12 ఏరియాల్లో పెరిక ఉద్యోగుల కమిటీలు

**సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి**

**నస్పూర్ (జనంసాక్షి):** సింగరేణిలోని 12 ఏరియాల్లో పెరిక ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీలను ఏర్పాటు చేసి, ఉద్యోగుల సమస్యలు,సంక్షేమ అంశాల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.శ్రీరాంపూర్ లోని పీవీఆర్ గార్డెన్‌లో పేరం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జరిగిన సంఘం ఆవిర్భావ సమావేశానికి సుమారు 400 మంది ఉద్యోగులు హాజరయ్యారు.రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతతో పాటు సామాజికంగా,రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు.తొలిదశలో శ్రీరాంపూర్ ఏరియా కమిటీని ఏర్పాటు చేశారు.అధ్యక్షుడిగా తీర్థాల సదానందం, ఉపాధ్యక్షుడిగా ఆకుల కృష్ణంరాజు, జనరల్ సెక్రటరీగా కారకూరి శ్రీనివాస్,సెక్రటరీగా ఎంబడి శ్రీనివాస్, కశాధికారిగా పేరం మనోహర్‌ను నియమించారు.విద్యార్థుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని విజయ్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్, ఎల్‌బీనగర్, కోకాపేట, మంచిర్యాలలో హాస్టల్, భవన నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సుంకరి ఆనంద్,చుంచు ఊసన్న, అచ్చ రఘు కుమార్,బోడకుంట ప్రకాష్,బొడ్డు శంకర్,డాక్టర్ రాజు కిరణ్,ఎంబడి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో మిషన్ క్లీన్అండ్ గ్రీన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం లోని సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మిషన్ క్లీన్అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రెండు వందల మంది పాఠశాల విద్యార్థులతో అధ్యాపకులు కలిసి పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో రోడ్లను ఊడ్చి చెత్తా చెదారాలను ఎత్తివేసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల విద్యార్థులకు సమాజం పట్ల అంకితభావం పరిసరాల పరిశుభ్రత అనే వాటిపై అవగాహన పొందుతారని ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.